# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 91 ప్రకాశం, మంగళవారం 30- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం! ఎంఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిటైర్డ్ ఉద్యోగి ఒకరు, సీటులో కూర్చుని దర్జాగా విధులునిర్వహిస్తుండడాన్ని ఆయన గమనించారు. ప్రైవేటు వ్యక్తి ఇక్కడ ఎలా పనిచేస్తున్నారు ? ఎవరు పర్మిషన్ ఇచ్చారు ? ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారు ? ఏం తమాషా చేస్తున్నారా ?... అంటూ సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ప్రైవేటు వ్యక్తులు లోపలికి వస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా, అదనంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని... అక్కడున్న పలువురిని ఆయన ప్రశ్నించారు. తమ దగ్గరనుంచి అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా పలువురుఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బందితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి దగ్గర అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతిపై ప్రజల నుంచి ఇటీవల ఫిర్యాదులు ఎక్కువగా



వస్తున్నాయని అన్నారు. ఇకనుంచైనా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

## పొదిలిలో ఎరువుల వ్యాపారి అవినాష్ పై దాడిని నిరసిస్తూ పట్టణంలో దుకాణాలు స్వచ్ఛందంగా మూసేసి బంద్ పాటిస్తున్న ఆర్యవైశ్య సంఘం....



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....**దాడికి పాల్పడిన ఎస్సై వి వేమన పై కఠిన చర్యలు చేపట్టాలని చిన్న బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం....పెద్ద బస్టాండ్ సెంటర్లో వాహనాలు ఆపి నిరసన తెలియజేసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు...తాసిల్దార్ కార్యాలయంలో అవినాష్ పై దాడికి పాల్పడిన ఎస్సై వివేమన పై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ సాజిదా వినతి పత్రం అందించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు....

## స్లాబు కుప్పకూలేనా! విన్నపాలు విన్నవలె..





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** స్థానిక ఏరియా వైద్యశాల ఆవరణములో ఉన్న ఉప వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము శిథిలావస్థకు చేరింది. కార్యాలయ స్లాబ్ పేచ్చులు ఊడి ఇనుప చువ్వలుదర్శనమిస్తున్నాయి. ఇక్కడ డిప్యూటీయూ డిఎంహెచ్వో, సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ దినదిన గండం నూరేళ్ల ఆయిస్ లాగా విధులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమస్యను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పలువురు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారుల చింతించినా ప్రయోజనం ఉండదు. ఆస్తి నష్టం నష్టం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహి%శీ%చవలసివస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనానికి మరమ్మత్తులను చేపట్టే దిశగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**పట్టణం 3 వార్డు, నల్లమల్లివారితోటలో గల సచివాలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సిబ్బంది ఏ ఏ విధులకు వెళ్లారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల అమలు గురించి ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి బృందావనం ప్రాంతంలో వీధులు, డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. వీధుల్లో చెత్తను ఏరోజుకారోజు తొలగించాలని అధికారులకు సూచించారు. ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. ప్లాట్ల యజమానులతో మాట్లాడి పిచ్చి మొక్కలు తొలగించాలని కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, శ్యామ్, యన్.లక్ష్మణరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్లో విశ్వాసం పెంపే లక్ష్యంగా పోలీసులు పని చేయాలి.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** నేరాల నియంత్రణతో పాటు సత్వర విచారణ, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీ ప్రజలు జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. సంబంధిత చట్టాలు పక్కాగా అమలయ్యేలా జవాబుదారీతనంతో పని చేయాలి. విచారణలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగించాలి. పోలీసు శాఖ వార్షిక నేర సమీక్షా సమావేశంలో కలెక్టర్ పి.రాజాబాబు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సమిష్టిగా పని చేయాలని పిలుపు. శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు......

## ఏపీ కత్వా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన.. ఆకు పాటి వెంకటేష్



**పామూరు, డిసెంబర్ 29, క్రైం కౌంటర్** జనవరి 4వ తేదీన పొదిలి లో జరిగే ఏపీ కత్వా ప్రకాశం జిల్లా 11 వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ను తన క్యాంపు కార్యాలయం లో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఏపీ కత్వా %ఞూా% కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ గద్దె సుధాకర్ , వార్డ్ మెంబర్ నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహా రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## భక్తులకు అందుబాటులోకి శ్రీగిరి మెట్ల మార్గం-భక్తుల హర్షం



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కొండ పైకి భక్తులతో పాటు స్థానికులు సులభంగా చేరుకునేందుకు వీలుగా గతంలో నిర్మించిన మెట్ల మార్గం చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారి భక్తులు ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వర రావు దృష్టికి రావడంతో ఆయన మెట్ల మార్గాన్ని వెంటనే శుభ్రపరిచి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు,

కమిషనర్ ఆదేశాలతో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది సోమవారం మెట్ల మార్గాన్ని శుభ్ర పరచడంతో పాటు

అవసరమైన మరమ్మతులను నిర్వహించి వినియోగంలోకి తీసుకు వచ్చారు,పరిసరాలను శుభ్ర పరిచారు, దీనితో భక్తులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు స్థానికులకు ఎంతో కీలకమైన మెట్ల మార్గాన్ని వినియోగంలోకి తీసుకువచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావుతోపాటు సంబంధిత అధికారులకు సిబ్బందికి శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు ధర్మకర్తల మండలి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు,


మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు సులభంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు.మంగళవారం ఉదయం 5 గంటల నుంచి భక్తులు ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

అలాగే భక్తులు తక్కువ సమయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు

శీఘ్ర దర్శన టోకెన్లను ముందస్తుగా భక్తులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు, శ్రీవారి శీఘ్ర దర్శనం టోకెన్లకు భక్తుల నుండి చక్కటి ప్రతిస్పందన లభించినట్లు తెలిపారు.

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ , ఢిల్లీలో నిర్వహించిన బాలల ధైర్యాన్ని త్యాగాన్ని స్మరించుకుంటూ వీర్ బాల్ దివాస్.






**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....**
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ , ఢిల్లీలో నిర్వహించిన బాలల ధైర్యాన్ని త్యాగాన్ని స్మరించుకుంటూ వీర్ బాల్ దివాస్. 20 25 వేడుకల సందర్భంగా ప్రకాశం జిల్లాలోని %జజ×% నందు ఆశ్రయం పొందుతున్న %శీతీజూష్ట్రుఅ, ంవఎఱ- శీతీజూష్ట్రుఅం% బాలలకు రాష్ట్ర జిల్లాస్థాయిలో వివిధ రంగాల ప్రతిభ చూపిన వారికి శ్రీయత పి రాజబాబు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ప్రకాశం జిల్లా , సర్టిఫికెట్స్ మరియు మేమౌంటు లు బాలలకు అందించడం జరిగింది. బాలసదనం ఒంగోలు నందు విద్య అ భ్యసించున్న వి.నికిత మరియు %ఎ%.శిరీష వీరు 10 వ తరగతిలో 550 పై 600 పైగా మార్కులు సాధించారు అలాగే బొమ్మరిల్లునందు విద్య అభ్యసించున్న పదిమందికి పైగా పిల్లలు జాతీయ రాష్ట్ర లెవెల్ లో క్రీడల్లో ప్రథమ ద్వితీయ బహుమతులు పొందడం జరిగింది పిల్లలందరినీ ఈరోజు జిల్లా కలెక్టర్ , అభినందించడం జరిగినది అదేవిధంగా బాలలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరు అని తెలియజేశారు .అదేవిధంగా జిల్లాల బాలల కోసం పనిచేసే సంస్థలు ఎన్జీవోస్ అన్ని శాఖల జిల్లా అధికారులు చొరవ తీసుకొని బాలల అభివృద్ధి కోస%శీ% వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ప్రకాశం జిల్లా , శ్రీయుత మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిని గారు జిల్లా బాలల సంరక్షణ అధికారి .శ్రీ. పి. దినేష్ కుమార్ (డీసీపీవో )మరియు ఔట్రీచ్ వర్కర్స్ శ్రీ శామ్యూల్ రాజు %జజ×% వారు మరీ సిబ్బంది పాల్గొన్నారు...


# క్రికెట్ టోర్నమెంటు ప్రారంభోత్సవం..

## రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**కొండపిలోని హైస్కూల్ గ్రౌండ్ లో దామచర్ల సత్య యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంను రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి , కొండపి, మర్రిపూడి మండల పార్టీ అధ్యక్షులు వసంత కుమార్ , గోపిరెడ్డి శ్రీనీసులు రెడ్డి , ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి వెంకటేశ్వర్లు , ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేరెడ్డి నర్సారెడ్డి , స్థానిక మండల నాయకులు,, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు -ఎంపీమాగుంట శ్రీనివాసులురెడ్డి



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఏడాదిలో వచ్చు 24 ఏకాదశులన్నిటిలో ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నది. వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహావిష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారనీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి తెలిపారు. విష్ణు భగవానుని పూజించిన వారికి మోక్ష ప్రాప్తి కలుగునని పురాణాలను తెలియజేస్తున్నాయి. , జిల్లా ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ జిల్లా ప్రజలకు ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు.

# కేబినెట్ ఆమోదంపై హర్షం ఎమ్మెల్యే నాగేశ్వర రావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపటంపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా, కందుకూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పునర్విభజన కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను ఆశలకు అనుగుణంగా తాము చేసిన పోరాటం ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు చరిత్రలో ఇది మరిచిపోలేని అధ్యాయమని తెలిపారు. డిసెంబర్ 31న కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలుపుతూ గెజిట్ విడుదలవుతుందని వివరించారు. నియోజవర్గ ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, అదే సమయంలో తోటివారికి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు రోడ్డు, సింగరాయకొండ రోడ్డులో త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమాలుఉంటాయన్నారు. తర్వాత కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డులో ఈ పనులు మొదలవుతాయన్నారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం మరో 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, త్వరలో నిధులు మంజూరు కానున్నాయనిచెప్పారు.
తన చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 4వ తేదీన



కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, గుంటూరు వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందిస్తామని చెప్పారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

# డివైడర్ పనులను పరిశీలన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు కందుకూరు,** పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో జరుగుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఇతర అభివృద్ధి పనులనుఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పామూరు రోడ్డు జంక్షన్ వద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పామూరురోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న సర్కిల్ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అక్కడి నుంచి పామూరు బస్టాండ్ వైపు నిర్మించిన డివైడర్, కరెంటు స్తంభాలు, డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను దగ్గరగా గమనించారు. పనులు త్వర త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు పనులు పూర్తికాగా, డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దివి కొండయ్య చౌదరి విగ్రహం వరకు పనులను సంక్రాంతిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ గణపతి, ఏఈ బాలాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, బెజవాడ ప్రసాద్, కాంట్రాక్టర్ గొంది నర్సింగరావు, షేక్ మున్న, తల్లపనేని రవీంద్ర, మంచిరాజు మురళి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**క్రైం కౌంటర్ న్యూస్ :** ఒంగోలు కలెక్టరేట్,డిసెంబరు 29 ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పీ రాజాబాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీకోసం హాలులో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలను విన్నవించారు. ఆయా సమస్యలపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతిఆర్జీని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూఅధికారి చిన ఓబులేశు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతితో పాటు పలుశాఖల అధికారులు ఉన్నారు.భారీగా వచ్చిన దరఖాస్తులు మీకోసం కార్యక్రమంలో ప్రజలనుంచి భారీగా అర్జీలు వచ్చాయి. మొత్తం 399 అర్జీలు రాగా అందులో 146 అర్జీలు రెవెన్యూ అంశాలపైనే వచ్చాయి. ఇతర సమస్యలపై 253 వచ్చాయి. సోమవారం రెవెన్యూ సమస్యలపై రెవెన్యూ క్లినిక్ నిర్వహించగా ఈ క్లినిక్‌లో ఒకే రోజు 146 అర్జీలు వచ్చాయంటే రెవెన్యూ సమస్యలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# పదవులు.. పథకాలు.. కేసులు.. విచారణలు..అరెస్టులు..

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 29** ఈ ఏడాది జిల్లాలో రాజకీయ సందడి జోరుగా సాగింది. నామినేటెడ్ పదవులతో కూటమి పార్టీలు ఉత్సాహం పుంజుకోగా, వైసీపీ నేతలు కేసులు.. విచారణలు.. అరెస్టులు.. జైళ్లతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కల్తీనెయ్యి, పరకామణి కేసులు ఆ పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయి. తిరుపతి కేంద్రంగానే ఈ రెండు కేసుల విచారణ జరగడం నాయకులు హాజరుకావడం.. కేడర్‌ను ఆందోళనకు గురిచేశాయి. ఎప్పటిలాగే చింతా మోహన్ స్వరం ఈ ఏడాదంతా వినిపిస్తూ కాంగ్రెస్ ఉనికిని జిల్లాలో కాపాడారు. ఇక జగన్ పాలనసాగిన ఐదేళ్లూ గృహనిర్బంధాలతో కదల్లేని వామపక్ష పార్టీలూ, అనుబంధ ప్రజా సంఘాలకు ఈ ఏడాది మళ్లీ నిరసనలకు స్వేచ్ఛ లభించింది. తరచూ ఎక్కడో ఒకచోట ప్రజాగళం వినిపిస్తూనే ఉన్నారు.



## స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ శిక్షణకార్యక్రమం



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**ప్రభాతవార్త, స్పెషల్ ఇంటెనెన్స్ రివిజన్ ఎన్నికల కమిషన్ సూచనలను ఏఎస్ఓ బి కృష్ణవేణి తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో సమావేశపు హాల్ లో బిఎల్ ఓ, బిఎల్ఎ శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బి ఎల్ ఓ, బిఎల్ఏలు చేయాల్సిన ప్రక్రియను తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ ఐప్రసాదు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ హుండీల లెక్కింపు కార్యక్రమం




**వలేటివారి పాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం హుండీలకార్యక్రమం ద్వారా నగదురూ టు 58, 87, 491/అన్నదానం కు కానుకల రూపంలో రూ 61 38 761/59 రోజులకు ఆదాయం వచ్చిందని డిసి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. యూఎస్ఏ డాలర్లు 131, సింగపూర్ డాలర్లు 2, బంగారం 0.89 గ్రాములు, వెండి గ్రాములు 6%శీ%1 ఆదాయము వచ్చిందని చెప్పారు. పర్య వేక్షణ అధికారిగా పి .సైదమ్మ బాయి, ఆలయ సిబ్బంది, యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకు కందుకూరు మేనేజర్, బ్యాంకు సిబ్బంది, పాలు సంస్థలు సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

**అంచూరి వెంకటరెడ్డి (పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు)**



**పామూరు, డిసెంబర్ 29, క్రైం కౌంటర్** పామూరు మండల ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ను పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకట్ రెడ్డి తెలిపారు. వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహావిష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారనీ వారు తెలిపారు. మండల ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు.

## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

**నారాయణ రెడ్డి (సి ఎస్ పురం మండలం మాజి సింగిల్ విండో అధ్యక్షుడు)**




**పామూరు, డిసెంబర్ 29, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ను సి ఎస్ పురం మండలం మాజి సింగిల్ విండో అధ్యక్షుడు బోయల్ల నారాయణరెడ్డి తెలిపారు. వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహావిష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారనీ వారు తెలిపారు. ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు.

## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు


**గంగసాని హుస్సేన్ రెడ్డి (పామూరు మండల వైసీపీ అధ్యక్షుడు)**



**పామూరు, డిసెంబర్ 29, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ను పామూరు మండల వైసీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి తెలిపారు.వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహావిష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారనీ వారు తెలిపారు. ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు.

## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

**యారవ రమా శ్రీనివాస్ (కనిగిరి నియోజకవర్గం ఏఎంసీ చైర్మన్)**



**పామూరు, డిసెంబర్ 29, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ను కనిగిరి నియోజకవర్గం ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ తెలిపారు వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహావిష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారనీ వారు తెలిపారు. ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు.

## టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డాక్టర్ ఉగ్ర, యారవ, పువ్వాడి, బొల్లా





**పామూరు,డిసెంబర్ 29, క్రైం కౌంటర్** పామూరు నెల్లూరు రోడ్డులో బ్రైట్ హార్ట్ హాస్పిటల్ ఎదురుగా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంను పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. నూతన కార్యాలయంను ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు నాయకులకు, పార్టీ అభిమానులకు రానున్న స్థానిక ఎన్నికలకు నాయకులకు కార్యకర్తలకు, కె ఎస్ ఎస్ సభ్యులకు బూత్ ఇన్చార్జిలను క్లస్టర్ ఇన్చార్జిలను సమన్వయం చేసుకుంటూ వారి సలహాలు తీసుకుంటూ రానున్న స్థానిక ఎన్నికలకు అన్ని మండలాలలో తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, పామూరు మాజీ సర్పంచులు కావిటి సుబ్బయ్య, సోమిశెట్టి నారాయణ,డివి మనోహర్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పాలపర్తి రమణయ్య, కాజా రహమతుల్లా, నార్సింగ్ సాంబయ్య, గడ్డం రామారావు, వాయునేని రాఘవ, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, ఎలమందల రహిముల్లా, అస్లీమ్, తడికమల్ల సుబ్బారావు, పులి నాయబా, పొక వినోద్, బండ్ల నారాయణ,కావేరి రసూల్, డోలా శేషాద్రి, పత్తు మస్తాన్,తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బొల్లా మహాలక్ష్మమ్మ, మున్ని, మద్దిశెట్టి రమాదేవి, షేక్ లూనా జబీన్, ఓరుగంటి సుబ్బమ్మ, షేక్ మస్తాన్ బీ, సయ్యద్ రజియా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రభుత్వం చేయూత

**క్రైం కౌంటర్ న్యూస్ :** కొండపి, డిసెంబరు29: క్రీడలకు ప్రజాప్రభుత్వం చేయూతనిస్తున్నదని, క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఏపీ మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. సోమవారం కొండపిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టెన్నిసబాల్ క్రికెట్ పోటీలను సత్య ప్రారంభించారు. క్రికెట్ ఆడి సత్య అభిమానులను అలరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సత్య మాట్లాడుతూ కొండపిలో దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో క్రీడా మైదానాన్ని నిర్మిస్తామన్నారు. స్థలం లేక నిర్మాణం జరగలేదన్నారు. ఏడాదిలోగా స్థలాన్ని ఎంపిక చేసి, క్రీడా మైదానం నిర్మించి, భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు వేదికగా కొండపిని తీర్చుదిద్దుతామన్నారు. 11 సంవత్సరాలుగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న నేతి రవికుమార్ (ఎన్ఆర్కె) యూత్‌ను సత్య అభినందించారు. టీడీపీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఆర్కెయూత్ అధ్యక్షుడు నేతి రవికుమార్, టీడీపీ కొండపి మండల అధ్యక్షుడు కొర్రపాటి వసంతరాయుడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నరసారెడ్డి, మర్రిపూడి మండల అధ్యక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధికార ప్రతినిధి దాసరి వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి చేరెడ్డి నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గం సమావేశం నుంచి ఏడ్చుకుంటూ బయటకు వచ్చిన మంత్రి మండిపల్లి



**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 29** ఏపీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. రంపచోడవరం, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సోమవారం జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో కలపనున్నారు. అలాగే రాజంపేటను.. కడప జిల్లాలో కలపనున్నారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో చేర్చనున్నారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరును.. తిరిగి నెల్లూరులో చేర్చనున్నారు. ఈ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

మరోవైపు మంత్రివర్గ సమావేశంలో రవాణా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని.. మదనపల్లె జిల్లాలో కలపాలనే ప్రతిపాదన రావటంతో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. దీంతో చంద్రబాబు ఆయనను ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చడానికి గల కారణాలను వివరించారు. అలాగే రాయచోటి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాంప్రసాద్ రెడ్డికి భరోసా ఇచ్చారు. అలాగే రాయచోటికి మెడికల్ కాలేజీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం పూర్తై బయటకు వచ్చే సమయంలోనూ.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కంటతడి పెట్టుకుంటూ బయటకు వచ్చారు. మరో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి బయటకు వస్తూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కేబినెట్ నుంచి కంటతడితోనే బయటకు వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని బీసీ జనార్ధన్ రెడ్డి ఓదార్చారు. మంత్రి మండిపల్లిని తన కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. మరోవైపు రాంప్రసాద్ రెడ్డికి మరోసారి సీఎం చంద్రబాబు వద్ద నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం.


మరోవైపు 2022 ఏప్రిల్ 4న అన్నమయ్య జిల్లా ఏర్పడింది. రాయచోటి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు రాయచోటిని మదనపల్లెలో కలపాలని నిర్ణయించటంతో ఆ ప్రాంతంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాటపట్టారు. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి అభివృద్ధి చెందాలంటే.. ప్రస్తుతం ఉన్న అన్నమయ్య జిల్లాను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సినిమా



## రామ్ చరణ్ 'పెద్ది'లో మరో స్టార్ యాక్టర్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే భారీ స్టార్ క్యాస్టింగ్ తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఉప్పెన సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, మీర్జాపూర్ వెబ్ సిరీస్ ఫేమ్ దివ్యేందు త్రిపాఠి, కమెడియన్ సత్య తదితరులు ఈ మూవీలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ మెగా మూవీకి స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, గ్లింప్స్ , సాంగ్ కు అభిమానుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా చికిరీ సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తోంది. వందల మిలియన్ల వ్యూస్ తో దూసుకెళ్లిపోతోంది. ఇప్పటికే ఈ పాట అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల మార్క్ అందుకుంది. ప్రస్తుతం పెద్ది సినిమా షూటింగ్ తెరకెక్కుతోంది. ఇటీవలే ఢిల్లీలో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీ కరించారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ కూడా అయ్యాయి.కాగా వచ్చే ఏడాది వేసవిలో పెద్ది సినిమాను రిలీజ్ చేయనున్నారు. రామ్ చరణ్ పుట్టిన రోజు కానుకగా మార్చి 27న ఈ మెగా మూవీని ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. దీంతో సినిమా ప్రమోషన్లలో స్పీడ్ పెంచింది చిత్ర బృందం. తాజాగా పెద్ది సినిమా నుంచి ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో నటిస్తోన్న ఓ టాలీవుడ్ స్టార్ నటుడి ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ గా మారింది. ఎందుకంటే ఈ ఫొటోలో ఉన్న నటుడిని గుర్తుపట్టడం కొంచెం కష్టమే.ఒకప్పుడు టాలీవుడ్ లో హ్యాండ్సమ్ హీరోగా చేశాడు. ఇప్పుడు విలన్ గానూ, సహాయక నటుడిగానూ అదరగొడుతున్నాడు. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంటోన్న ఆ నటుడు మరెవరో కాదు జగపతి బాబు. ఇందులో ఆయన అప్పలసూరి అనే పాత్రలో కనిపించనున్నారని పెద్ది చిత్ర బృందం ప్రకటించింది. ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన జగ్గూ భాయ్ ఇందులో పాజిటివ్ రోల్ లో నటిస్తున్నాడా? లేదా నెగిటివ్ క్యారెక్టరా అన్నది సినిమా రిలీజ్ అయితే తప్ప క్లారిటీ రాదు.






## 10 రోజులు షుగర్ తినడం మానేస్తే రప్పా రప్పే.


ప్రస్తుత కాలంలో షుగర్ కట్ చాలెంజ్ ట్రెండ్ అవుతోంది. అంటే చక్కెర వినియోగాన్ని తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం.. ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి, బరువు తగ్గడానికి, శక్తి పెంచుకోవడానికి, మధుమేహం వంటి సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది.. కానీ దీనిలో చక్కెర కోరికలను నియంత్రించడం, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండటం సవాలుగా ఉంటుంది.. అన్ని చక్కెర ఆహారాలను తగ్గించడం లేదా మానేయడం అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. అందుకే.. ప్రజలు తమ తినే ఆహారంలో ఎంత చక్కర ఉందో తెలుసుకోవాలని ఆసక్తి పెరిగింది. తినే ఆహారంలో చక్కెరను నివారించిన తర్వాత మన శరీరంలో జరిగే మార్పులు ఏంటి నిపుణులు ఏమంటున్నారు..? అనే వివరాలను తెలుసుకుందాం..

2023 లాన్సెట్ ప్రచురించిన రిపోర్ట్ ప్రకారం.. భారతదేశంలో 10 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ టైప్ టు దయాబెటిస్ ఇన్సులిన్ నిరోధకత, ఉబకాయం, నాన్ ఆల్కహాలిక్ క్ ఫ్యాటీ లివర్ డిసీస్, గుండె జబ్బులు అనేక పరిణామాలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మన శరీరానికి గ్లూకోజ్ అనే చక్కెర కచ్చితంగా అవసరం. మెదడు పనితీరుకు ఈ గ్లూకోస్ ఎంతో అవసరం. మొత్తం శరీరానికి శక్తినిచ్చే ప్రధాన వనరు ఈ గ్లూకోస్. కానీ మన ఆహారంలో గ్లూకోస్ ను బయట నుంచి కలపాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మనం తినే ఆహారం నుంచి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులను విచ్ఛిన్నం చేయడం ద్వారా మన శరీరం దానికి అవసరమైన గ్లూకోస్ ను తయారు చేసుకోగలదు.

పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు వంటి కార్బోహైడ్రేట్లు ఉన్న అన్ని ఆహారాలలో చక్కెర సహజంగా కనిపిస్తుంది. సహజంగా చక్కెర ఉన్న ఆహారాలను తీసుకోవడం హానికరం కాదు. కానీ మనం తినే ఆహారంలో బయటి నుంచి షుగర్ యాడ్ చేయడం వల్ల అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది. ఈ బయటి నుంచి ఆడ్ చేసే షుగర్ తగ్గించడం వల్ల చాలా స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నాయని ఎక్స్పర్ట్స్ అంటున్నారు. యాడెడ్ షుగర్ తగ్గించడం వల్ల మొదట్లో కొంత మందికి తలనొప్పి, అలసట మానసికంగా కొన్ని మార్పులు కనిపించడంతోపాటు.. భవిష్యత్తులో మంచి రిజల్ట్ కు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు.

యాడేడ్ షుగర్ అది రోజులపాటు పూర్తిగా మానేయడం వల్ల కొలెస్ట్రాల్, రక్తపోటు స్థాయిలో మార్పులు వస్తాయని నిపుణులు అంటున్నారు. మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యం ఆరు రోజుల్లో మెరుగుపడుతుంది.. వారం రోజుల్లో మానసిక స్థితిలో మార్పు, పది రోజుల్లో చర్మం ప్రకాశవంతంగా మారడం ప్రారంభమవుతుందని పరిశోధకులు తెలుపుతున్నారు. శరీర బరువులో మార్పులను గమనించడానికి కనీసం ఒక నెలపాటు షుగర్ కు దూరంగా ఉండాలని.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి అని వైద్యులు అంటున్నారు.

పెద్దలు రోజుకు 30 గ్రాములకు మించి యాడెడ్ షుగర్ తీసుకోవద్దని, రెండు నుంచి మూడు సంవత్సరాల మధ్య పిల్లలు రోజుకు 14 గ్రాములకు మించి యాడెడ్ షుగర్ తినకూడదు. రోజువారి క్యాలరీలలో 10 శాతానికి పైగా ఉండకూడదు. ఐదు శాతంకి ఈ యాడేడ్ షుగర్ తగ్గిస్తే అదనపు ప్రయోజనాలు పొందవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది.



## తినేముందు తప్పక తెలుసుకోండి..

సాయంత్రం కాగానే చల్లని వాతావరణంలో వేడివేడిగా ఏదైనా తినాలనిపించడం సహజం. ముఖ్యంగా చలికాలం, వర్షాకాలంలో సమోసాలు, పకోడీలు, బజ్జీల మీదకు మనసు మళ్లుతుంది. అయితే సాయంత్రం 6 గంటల తర్వాత మీరు తీసుకునే ఆహారమే మీ జీర్ణక్రియను, జీవక్రియను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటో ఒకసారి చూద్దాం..

సాయంత్రం 6 తర్వాత వీటిని దూరం పెట్టండి

రుచి కోసం మనం తినే కొన్ని పదార్థాలు శరీరంలో కొవ్వును, చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెంచుతాయి. ముఖ్యంగా ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది..

వేయించిన పదార్థాలు: సమోసాలు, వేయించిన మోమోలు, పకోడీలు.జంక్ ఫుడ్: వెన్న ఎక్కువగా ఉండే బర్గర్లు, పిజ్జాలు.

స్వీట్లు: జిలేబీలు మరియు అధిక చక్కెర కలిగిన ఇతర స్వీట్లు.

స్ట్రీట్ ఫుడ్: పానీపురి వంటి మసాలా ఆహారాలు.

ఎందుకు తినకూడదు?

వేయించిన ఆహారాలకు, టైప్-2 దయాబెటిస్‌కు ప్రత్యక్ష సంబంధం ఉంది. ఇవి ఇన్సులిన్ నిరోధకతను పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను అస్తవ్యస్తం చేస్తాయి. రాత్రి వేళల్లో జీర్ణక్రియ మందగిస్తుంది. ఈ సమయంలో భారీ ఆహారం తీసుకోవడం వల్ల గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. నూనెలో వేయించిన పదార్థాలు పేగుల్లోని మంచి బ్యాక్టీరియాను తగ్గించి, వాపును పెంచుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. వీటిలో కేలరీలు అధికంగా ఉండటం వల్ల శరీరంలో కొవ్వు వేగంగా పేరుకుపోతుంది.

సాయంత్రం పూట ఆరోగ్యకరమైన స్నాక్స్ ఏవి?

వేయించిన స్నాక్స్‌కు బదులుగా కడుపుకు తేలికగా ఉండే, పోషక విలువలు కలిగిన ఈ క్రింది ఆహారాలను ఎంచుకోవచ్చు:

నూనె లేకుండా వేయించిన మఖానా ఆరోగ్యానికి మంచిది.

ఉడికించిన స్వీట్ కార్న్. వేడివేడి వెజిటబుల్ సూప్.

## 7 వికెట్లంటే సామాన్యమా సామీ..

ఐపీఎల్ 2026 వేలానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం ఇవ్వకపోయినా, మహారాష్ట్ర ఆల్ రౌండర్ రామకృష్ణ ఘోష్ పై నమ్మకంతో అతడిని రిటైన్ చేసుకుంది. ఇప్పుడు ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రామకృష్ణ దేశవాళీ క్రికెట్‌లో నిప్పులు చెరుగుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఏకంగా 7 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు.

జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియం వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రామకృష్ణ ఘోష్ తన బౌలింగ్‌తో మ్యాజిక్ చేశాడు. కేవలం 9.4 ఓవర్లు వేసి, 42 పరుగులకే 7 వికెట్లు పడగొట్టాడు. ఈ అద్భుత ప్రదర్శనతో మహారాష్ట్ర తరపున విజయ్ హజారే ట్రోఫీలో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన బౌలర్‌గా రామకృష్ణ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు 2014లో డొమినిక్ ముత్తుస్వామి పేరిట ఉన్న (6 వికెట్లు) రికార్డును ఇతడు చెరిపివేశాడు. అతని స్పెల్ ధాటికి హిమాచల్ ప్రదేశ్ జట్టు 270 పరుగులకే కుప్పకూలింది.

విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో 7 అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్ల జాబితా చాలా చిన్నది. రామకృష్ణ ఘోష్ ఈ ఘనత సాధించిన కేవలం 12వ బౌలర్‌గా నిలిచాడు. షాబాజ్ నదీమ్, అర్పిత్ గులేరియా (8 వికెట్లు) ఈ జాబితాలో ముందుండగా, ఇప్పుడు రామకృష్ణ పేరు కూడా ఆ దిగ్గజాల సరసన చేరింది. హిమాచల్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే టాప్-4 బ్యాటర్లను పెవిలియన్ పంపి ఆ జట్టు వెన్నుముక విరిచాడు.

రామకృష్ణ కేవలం బౌలర్ మాత్రమే కాదు, పక్కా ఆల్ రౌండర్ అని నిరూపించుకుంటున్నాడు. ఇదే టోర్నీలో పంజాబ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో బ్యాట్‌తో మెరుపులు మెరిపించి 73 పరుగులు చేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోనూ అతనికి రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో ఇప్పటివరకు గణాంకాలు అంత గొప్పగా లేకపోయినా, ప్రస్తుతం ఉన్న ఫామ్ చూస్తుంటే ఐపీఎల్ 2026లో సీఎస్కే తరపున తుది జట్టులో అతనికి చోటు ఖాయమనిపిస్తోంది.

చెన్నై సూపర్ కింగ్స్ ఎప్పుడూ యంగ్ టాలెంటును ప్రోత్సహిస్తుంది. 2025లో 30లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వలేదు, కానీ అతడిలోని టాలెంట్‌ను గుర్తించి వదులుకోలేదు. రామకృష్ణ ఘోష్ ఇప్పుడు చేస్తున్న రికార్డులు చూస్తుంటే, వచ్చే ఐపీఎల్ సీజన్‌లో చెన్నైకి మరో శార్దూల్ ఠాకూర్ దొరికాడని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.




## కోచ్ పదవి నుంచి గౌతమ్ గంభీర్ అవుట్?

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను పదవి నుంచి తొలగిస్తున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. కివీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ ఓడిపోవడం, ఆపై వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోవడంతో గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో ఆయనను తప్పించి కొత్త కోచ్‌ను తెస్తున్నారని ప్రచారం జరిగింది. అయితే ఈ రూమర్లపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఘాటుగా స్పందించింది.

రాజీవ్ శుక్లా ఏమన్నారంటే?

బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఈ వ్యవహారంపై నోరు విప్పారు. గంభీర్‌ను తొలగిస్తున్నారనేది కేవలం మీడియా సృష్టి అని కొట్టిపారేశారు. "కోచ్ మార్పు గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవం. మా వద్ద అలాంటి ప్లాన్ ఏదీ లేదు. గంభీర్ పదవికి ఎలాంటి ఢోకా లేదు" అని ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. దీంతో గంభీర్ ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

బీసీసీఐ సెక్రటరీ సీరియస్

అంతకుముందు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కూడా ఇదే విషయంపై స్పందించారు. గంభీర్‌ను తీసేస్తున్నారనే వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, ఇదంతా ఎవరో కల్పించిన కట్టుకథ అని ఆయన మండిపడ్డారు. కొన్ని మీడియా సంస్థలు కావాలనే తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నాయని, టీమ్ ఇండియా కొత్త కోచ్ కోసం తాము ఎలాంటి అన్వేషణ చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.

ముందున్నది అసలైన సవాలు

టెస్టుల్లో పరాజయాలను పక్కన పెట్టి, టీమిండియా ఇప్పుడు వైట్ బాల్ క్రికెట్‌పై దృష్టి సారించనుంది. ముఖ్యంగా 2026లో జరగబోయే టీ20 వరల్డ్ కప్ భారత్‌కు చాలా కీలకం. ఈ మెగా టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచి తన టైటిల్‌ను కాపాడుకోవాలని టీమ్ ఇండియా పట్టుదలతో ఉంది. గంభీర్ పర్యవేక్షణలోనే జట్టు ఈ టోర్నీకి సిద్ధం కానుంది.

మొత్తానికి బీసీసీఐ ఇచ్చిన ఈ క్లారిటీతో కోచ్ మార్పుపై జరుగుతున్న చర్చకు తెరపడింది. ఇప్పుడు అందరి దృష్టి గంభీర్ సారథ్యంలో భారత్ మళ్ళీ విజయాల బాట ఎలా పడుతుంది అనే అంశంపైనే ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com